
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

## రంగారెడ్డి



# వికారాబాద్‌లో 'ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక' ప్రారంభం




**వికారాబాద్,** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో చేపట్టిన 99 రోజుల 'ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక' వికారాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని 10వ వార్డు (అనంతగిరిపల్లి) లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అర్థ సుధాకర్ రెడ్డి ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.99 రోజుల ప్రణాళికతో ప్రతి వార్డులో సంపూర్ణ పరిశుభ్రతను సాధించడం. శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గడ్డం అనన్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, ఞాలు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్ది, ప్రజలకు మెరుగైన పురపాలక సేవలు అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యూరియా కోసం రైతుల ధర్నా





**చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**
చింతపల్లిలో యూరియా కొరతను నిరసిస్తూ భారీగా రైతుల ధర్నా చేపట్టారు. గంటల తరబడి క్యూలో నిల్చున్నా ఎరువులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు చింతపల్లి సాయిబాబ మందిరం దగ్గర భారీ సంఖ్యలో రైతుల ఒకేసారి రోడ్ మీద వచ్చి గంటల తరబడి ధర్నాలు చెందిన ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు ఆన్లైన్ పోర్టల్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే నిల్వలు అయిపోతున్నాయని, పంటలకు సమయానికి యూరియా అందక సాగు దెబ్బతింటోందని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి సరిపడా స్టాక్ అందుబాటులోకి తెచ్చి రైతులకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# రెవెన్యూ డివిజన్‌గా కొడంగల్!

- ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు
- మారనున్న పట్టణ రూపురేఖలు
- నియోజకవర్గం ఒకే జిల్లాలో కొనసాగేలా చర్యలు
- కొడంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

**కొడంగల్(వికారాబాద్):** కొడంగల్ ప్రాంత సమగ్ర అభివృద్ధిలో భాగంగా డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. డివిజన్ ఏర్పాటుతో వెనకబడిన కొడంగల్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతం నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు రెండు జిల్లాల్లో కొనసాగడంతో ఒకే జిల్లాలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.దీంతో కొడంగల్ ప్రాంతం డివిజన్ ఏర్పాటుతో రూపురేఖలు మారనున్నాయి. మొదటగా కొడంగల్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని భావించినా డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వెనకబడిన కొడంగల్‌ను ప్రణాళికబద్ధంగా అభివృద్ధితో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం ఫోకస్ పెట్టారు. డివిజన్ ఏర్పాటుపై ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు.

# కుల్కచర్ల పోలీస్ స్టేషన్








**వికారాబాద్ జిల్లా :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం -- పోలీస్ శాఖ -- ౧+ చీూదీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు ఈ రోజు కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాలుగు గ్రామాలలో నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్స్ ూజూ రమేష్ కుమార్ (హైదరాబాద్), కుల్కచర్ల వీ=ూ మనోహర్ చక్రవర్తి, చౌడాపూర్ వీ=ూ వెంకటేశ్వర్లు, కుల్కచర్ల వీూణూ రామకృష్ణ, చౌడాపూర్ వీూణూ సోమలింగం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పెర్తా నాయక్, మెడికల్ ఆఫీసర్ కిరణ్ హాజరయ్యారు.గ్రామ ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు మరియు చట్టపరమైన చర్యల గురించి అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు గ్రామస్థులతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించబడినవి.

1. కుల్కచర్ల గ్రామం

కుల్కచర్ల సర్పంచ్ వరవాల అంజయ్య, గ్రామ సెక్రటరీ భాస్కర్, ఐజజ వైస్ ప్రెసిడెంట్ భీమ్ రెడ్డి, మాజీ వీూజ ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సుమారు 240 మంది పాల్గొన్నారు.
గాఊ బాలుర పాఠశాల మైదానంలో ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం నిర్వహించబడింది.
విద్యార్థులు మరియు గ్రామస్థులతో కలిసి 600 మీటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు.

2. బండెన్‌కిచెర్ల గ్రామం

సర్పంచ్ మడుగు శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పంబండ్ దేవాలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది పాల్గొన్నారు.
ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ వద్ద మధ్యాహ్నం 12:00 గంటలకు కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా 200 మీటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు.

3. ముజాయిద్‌పూర్ గ్రామం

సర్పంచ్ చంద్రభూపాల్ రావు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది పాల్గొన్నారు.
గాఊ పాఠశాల మైదానంలో మధ్యాహ్నం 1:45 గంటలకు కార్యక్రమం నిర్వహించబడింది
విద్యార్థులు మరియు గ్రామస్థులతో కలిసి 300 మీటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు

4. చౌడాపూర్ గ్రామం

సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్ రాజు, ×చీజ పార్టీ అధ్యక్షుడు ఎల్పాటి అశోక్ కుమార్, దీ=ూ నాయకుడు సుధాకర్ రెడ్డి, దీజీూ నాయకుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో సుమారు 270 మంది పాల్గొన్నారు.
గాఊ చౌడాపూర్ వద్ద మధ్యాహ్నం 3:45 గంటలకు కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా 500 మీటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాలలో ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం లేదా విక్రయం జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.
ాఊకుల్కచర్ల పోలీస్ స్టేషన్

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# పద్మారావు నగర్ లో 50% డిస్కౌంట్ తో థాంకోస్ నాచురల్ ఐస్ క్రీం, కేఫ్ ను ప్రారంభించిన

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**






**సీకింద్రాబాద్,మార్చ్ 06 ప్రజాపాలన** వేసవి కాలంలో ప్రజలకు చల్లని తీపి రుచులు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన థాంకోస్ బ్రాండ్ పేరు తో ఏర్పాటు చేసిన ఐస్ క్రీమ్ పార్లర్ అండ్ కేఫ్ ను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు పద్మారావు నగర్‌లోని ప్రధాన రహదారి పై ఉన్న ఈ ఐస్ క్రీం పార్లోర్ అండ్ కేఫ్ వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించే చల్లని రుచులతో థాంకోస్ నాచురల్ ఐస్ క్రీమ్స్ అండ్ కేఫ్, పద్మారావు నగర్‌లో ప్రారంభమైంది ఈ సందర్భంగా ఆయన పార్లర్‌ను పరిశీలించి అక్కడ అందుబాటులో ఉన్న వివిధ రకాల ఐస్ క్రీమ్‌ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వేసవిలో ప్రజలు చల్లని పానీయాలను ఎక్కువగా ఇష్టపడతారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తయారు చేసిన ఐస్ క్రీమ్‌లు పిల్లలు, పెద్దలకు ఎంతగానో ఇష్టపడి పోషక పదార్థాలు కలిగిన ఐస్ క్రీమ్‌లను అప్పుడప్పుడు తీసుకుంటే ఆరోగ్యానికి కూడా మంచిదని, మంచి ఆఫర్లతో ప్రారంభించిన ఈ ఐస్ క్రీమ్ పార్లర్ మూడు పువ్వులు ఆరు కాయలుగా నడవాలని నిర్వాహకులను ఆశీర్వదించారు మొదటిగా ఆయన చేతితో డబ్బులు ఇచ్చి బోనీ చేసి ఐస్ క్రీమ్ ని కొనుగోలు చేశారు యజమాని నిఖిల్ కుమార్ మాట్లాడుతూ థాంకోస్ ఐస్ క్రీమ్స్ అండ్ కేఫ్ లో నాచురల్ ఫ్లేవర్స్‌తో తయారు చేసిన పలు రకాల ఐస్ క్రీమ్‌లు అందుబాటులో ఉంటాయని మొదటి నెలలో 50% డిస్కౌంట్ తో సేవలందించనున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఐస్ క్రీమ్‌లు అందించడం మా లక్ష్యం భవిష్యత్తులో ఇలాంటి ఐస్ క్రీమ్ పార్లర్‌లను మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు కుసుమ,నికిత, వేదవ్యాస్, ప్రశాంతి, శ్రీకాంత్, లతా రవితోపాటు లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు), స్థానిక నాయకులు ముక్క శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, మహేందర్ గౌడ్, గజ్జల శ్రీనివాస్, హరి చారి, రవి, దేవేందర్, ఎస్. రాజేందర్, విజయ్ శంకర్, అజయ్, పాల్గొన్నారు.

# ఎక్సలెన్షియ పేరుతో గౌతమ్ క్వీన్స్ క్యాంరిట్జ్ పాఠశాలల సంయుక్తంగా నిర్వహించిన

**- వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో ఘనంగా జరిగాయి**

**- ఉదయ భాస్కర్ పాఠశాల డైరక్టర్**



**సికింద్రాబాద్ మార్చ్ 06 ప్రజాపాలన** ఎక్సలెన్షియ పేరుతో గౌతమ్ క్వీన్స్ క్యాంరిట్జ్ పాఠశాలల సంయుక్తంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సౌత్ ఇండియా కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ విష్ణు ప్రియ, తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో పాఠశాల విద్యార్థులతో కలిసి గణేష్ మాస్టర్ డాన్స్ చేస్తూ సందడిగా గడిపారు. వార్షికోత్సవ కార్యక్రమంలో ఈ సంస్థల డైరెక్టర్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ మ్యాథమెటిక్స్ లో తమ సంస్థ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు. మధ్యతరగతి విద్యార్థులకు సైతం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన గుద్దిన అందిస్తూ తక్కువ ఖర్చుతోనే వారిని ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్తున్నట్లు వెల్లడించా

## హైదరాబాద్




# ఘనంగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సీతారాం నాయక్ కు సన్మానం



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమితులైన నేనావత్ సీతారాం నాయక్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హనుమ నాయక్ అధికారిక ఉత్తర్వులు అందజేసి బాధ్యతలు అప్పగించారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలిపారు.



సమీకరించు - Gather - संगठित　బోధించు - Study - अध्ययन　పోరాడు - Struggle - संघर्ष

గిరిజన సేవా సంఘం
DISTRICT SCHEDULED TRIBES WELFARE ORGANISATION
Establishment : The Society Registration Act 1860 Regd. No. 7003/1998
కార్యాలయము : పంతు నాయక్ గిరిజన భవన్, పిల్లలమర్రి రోడ్, మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ - 509 001. తెలంగాణ.

రాష్ట్ర అధ్యక్షులు :
వి. హన్మానాయక్
సెల్ : 9010 24 2235
E-Mail : hanmanaik117@gmail.com

Ref. No. :
Date :

Appointment Letter

Date: 06/03/2026.

To.
N. Seetharam Naik
President
GHMC Hyderabad
Hyderabad.

Sub: Appointment of GHMC Hyderabad President Reg.

Dear N. Seetha Ram

I am pleased to inform you that you have been appointed as GHMC Hyderabad President.

This is an official letter confirming your appointment with District schedule tribe welfare organisation Establishment: the society registration act 1860 registered NO 7003/ 1998 for a period of two year.

We look forward to years of fruitful cooperation and success.

We wish you all the best in your new responsibility for a good cause of community.

Congratulations and welcome to District schedule tribe welfare organisation.

V Hanma Naik
Telangana State
president

రాష్ట్ర అధ్యక్షులు
గిరిజన సేవా సంఘం
తెలంగాణ రాష్ట్ర

ఈ సందర్భంగా హనుమ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసే నాయకత్వం అవసరమని అన్నారు. సీతారాం నాయక్ సేవాభావం, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్రను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష పదవికి నియమించామని తెలిపారు. నగర పరిధిలో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వారికి అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్‌కు చెందిన సీతారాం నాయక్ గత కొంతకాలంగా గిరిజనుల హక్కుల కోసం, వారి సామాజిక--ఆర్థిక అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నారు. ఆయన నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంఘం నాయకులు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీతారాం నాయక్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. గిరిజన సమాజ సమస్యలను పరిష్కరించేందుకు సంఘం నాయకులతో కలిసి సమన్వయంతో పనిచేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు చేరేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని సీతారాం నాయక్‌కు అభినందనలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గిరిజనుల సంక్షేమం కోసం ఆయన చేపట్టే కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే మా అందరి లక్ష్యం

**- విలేకరుల సమావేశంలో మీూా మేఘారెడ్డి,**

**DCC అధ్యక్షులు శివసేన రెడ్డిలు**



**భవిష్యత్తు ప్రజా పాలన ప్రతినిధి అవినాష్:**భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేసేంతవరకు విశ్రమించకూడదని, ప్రతి ఒక్కరం సంఘటితంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారుశుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారుఈ నెల 9వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు బూత్ స్థాయి కమిటీ, వార్డ్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు వారు కాంగ్రెస్ పార్టీ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం బూతు అధ్యక్షుడిని కూడా నియమిస్తుందన్నారుఓటు హక్కు ఉన్న బూతులోనే అక్కడి నాయకుడు బూతు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని ఉదాహరణకు వనపర్తి ఎమ్మెల్యేకి మంగంపల్లిలో ఓటు హక్కు ఉందని ఓటు హక్కు ఉన్న బూత్ కి ఎమ్మెల్యే బూత్ అధ్యక్షుడిగా ఉంటారని వారు తెలిపారు వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విభాగాలను సైతం ఏర్పాటు చేస్తారనిఅలాగే చీూఖ× సంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారుకాంగ్రెస్ మహిళా విభాగం కూడా ఎన్నుకోబడుతుందని ఎవరైతే ఉత్సాహంగా పని చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వారు తెలిపారుకాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ఎవరు కూడా నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేయాలని వారు సూచించారుఈ పత్రిక సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లుకాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**-దారావత్ సురేష్ నాయక్**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**

**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 06 (జనగామ జిల్లా):**



కొడకండ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారం తో మంజూరు చేసిన 08 వి వో భవనాలకు ఆయా గ్రామాల సర్పంచ్ లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్, అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని దారవత సురేష్ నాయక్ అన్నారుమండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తో కలిసి 60 లక్షల నిధులతో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సహకారం తో మంజూరు చేసిన వి వో కార్యాలయాలు, స్టోరేజ్ గోదాం, నైబర్ గుడ్ సెంటర్ పనులు మంజూరు కాగా పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా సంఘం సభ్యులు సమావేశం నిర్వహించుకొనుటకు అద్దె భవనాలు కాకుండా సొంత భవనాల నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగశేషాద్రి సూరి,పి ఆర్ ఏ ఈ రాహుల్, ఉపసర్పంచ్ ఎం డి షన్న, మాజీ సర్పంచ్ మధుసూదన్, మాజీ ఎంపీటీసీ లు అందే యాకయ్య, మసురం సువర్ణ మోహన్, ఐకెపి అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వార్డ్ సభ్యులు, వివో ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగాం




# శాతపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం:

**-ప్రారంభించిన సర్పంచ్ లొనే శ్రీనివాస్.**

**-మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు**





**భవిష్యత్ ప్రజాపాలన మార్చి 06(పాలకుర్తి):**
జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ సర్పంచ్ లొనే శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,,,గ్రామీణ ప్రాంత ప్రజలకు నగర స్థాయి మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరానికి వచ్చిన రోగులకు నిష్ణాతులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి వైద్యులు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు, ఉపసర్పంచ్ పసులాది చిన్న యాకయ్య, సీనియర్ నాయకులు తోడేటి చిన్న యాదయ్య, ఏలూరి యాకన్న,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొందుగుల కొండయ్య, మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, యువజన నాయకులు బొట్టు శ్రీధర్, రామకృష్ణ, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

వరంగల్



# వద్య తండా గ్రామ పంచాయతీ అభివృద్దే నా లక్ష్యం సర్పంచ్ శ్రీ నేనావత్ లక్ష్మీసర్దార్ నాయక్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ తిరుపతి,వద్య** శ్రీశక్తి భవన్ మహిళా స్వయం సహాయక భవన్ కి భూమి.పూజ,చేసిన సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ లక్ష్మీ సర్దార్ నాయక్ మాట్లాడుతూశ్రీశక్తి భవన్ మహిళా స్వయం సహాయక భవన్ కి భూమి పూజ చేశాము అన్నారు శ్రీశక్తి భవన్ ను అతిత్వరలో భవనం నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు ఒక్కొక్కటిగా నా 5ఏండ్ల పాలనలో అన్ని పూర్తి అయ్యేవరకు శ్రమిస్తానానీ అన్నారుశ్రీశక్తి భవన్ మహిళా స్వయం సహాయక బృందాలు ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక సాధికారత, సమావేశాలు మరియు కార్యక్రమాల కోసం ఈ భవనం నిర్మాణం ప్రారం భించామని ఈ ప్రత్యేక భవనాలు మహిళా సంఘాల సమావేశాలకు, కుటీర పరిశ్రమల నిర్వహణకు ఉపయోగిస్తారుఈ భవనాల నిర్మాణ పనులు చేపట్టామని అతి త్వరలోనే శ్రీ శక్తి భవనం మా దైవం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి చే ప్రారంభిస్తామన్నారు గ్రామ వీధుల్లో పేరుకుపోయిన కంపచెట్లను తొలగించామని రోడ్ల పక్కన ఉన్న చెట్లను జెసిబి తో అన్ని తొలగించి శుభ్రం చేశామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను వేధించిన ఇద్దరు ఆకతాయిలను అరెస్టు చేసిన జిల్లా షిటీమ్.

**- మహిళలను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన షీ టీం ఎస్సై రజిత.**








**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** బస్టాండ్ ఆవరణలో మహిళలను వేధిస్తున్నారని సమాచారంతో జిల్లా షీ టీం సభ్యులు ఎస్సై రజిత, ఏఎస్ఐ విజయలక్ష్మి మాఫ్టీ లో వెళ్లి బస్టాండ్ ఆవరణలో నిఘా పెట్టి మహిళలను వేధిస్తున్న ఇద్దరు నిందితులను గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించారు.మహిళల భద్రతపై జిల్లా షీ టీం నిరంతరంగా పనిచేస్తుందని మరోసారి రుజువైంది.నాగర్‌కర్నూల్ షీ టీం ప్రతి వేధింపు ఫిర్యాదును తీవ్రంగా తీసుకుంటుందని, మహిళల భద్రత కోసం ఇలాంటి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని, షిటీమ్ టీమ్ 24/7 నిరంతరం అలర్ట్‌గా ఉంటుందని, మహిళలు ఎవరైనా వేధింపులు, సతాయింపులకు గురైతే భయపడకుండా వెంటనే జిల్లా షీ టీం నంబర్ 8712657676, డయల్ 100 ను సంప్రదించాలని ఎస్సై రజిత తెలిపారు

# యుద్ధం వద్దు శాంతి ముద్దు పీపుల్స్ సొసైటీ దళిత సంఘాలు

**అచ్చంపేట : జర్నలిస్ట్ జలగం సురేందర్ :**మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ చైతన్య అధ్యక్షతన అంబేద్కర్ చౌరస్తా అచ్చంపేట లో యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచానికి ప్రజలందరూ తెలియజేయాలని కోరడం జరిగింది,యుద్ధం వల్ల ప్రపంచంలోని ప్రజలందరూ పెట్రోల్ నిత్యవసర ధరలు పెరిగి అందరూ ఇబ్బంది పడతారని ఒక దేశం పట్ల ఇంకొక దేశానికి శాంతి నెలకొలపాలని, ఐక్యరాజ్యసమితి,,, జోక్యం....చేసుకోవాలని కోరారు, ఇదే రకమైనటువంటి యుద్ధం జరిగితే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని దళిత సంఘాల నేతలు మైనార్టీ సంఘం నేతలు హెచ్చరించారు.... నేటి విద్యార్థులే రేపటి పౌరులు ప్రతి ఇంట్లో ప్రపంచంలో జరిగే యుద్ధం గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని అందరూ ఆందోళన చేయాలని యుద్ధం ఆపాలని డిమాండ్ చేయాలని కోరారు,, ఇరాక్ పై అమెరికా గల్ఫ్ దేశాలను...అడ్డుపెట్టుకొని ట్రంప్ స్వార్థ ప్రయోజనాల కోసం




పెట్రోల్ దోచుకోవడం కోసం.... ఇతర దేశాల పట్ల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించడం దుర్మార్గమైన....దుష్టుని... దుర్మార్గులు... చేస్తున్న యుద్ధం యావత్ ప్రపంచ జాతి ఇబ్బందులకు గురి చేస్తున్న ట్రంపు కు వ్యతిరేకంగా ఆందోళన చేయాలి అని తీర్మానించారు...

# విద్యార్థుల విద్య విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడబోదు : ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్:** భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘుసాగర్ :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో భాగంగా అందిస్తున్న ఆర్టీఎఫ్ (ఫీజు) చెక్కులను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకడుగు వేయదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల విద్య విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడబోదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ విద్యార్థులకు 2019 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు.డిగ్రీ కళాశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు మొత్తం రూ.6 లక్షల 30 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిధులు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్, అధ్యాపకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ సునీంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్ వసంత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నాగర్‌కర్నూల్



# తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ సనాక సమావేశం...



**నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్:**
మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు
శ్రీ దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, వివిధ విభాగాల చైర్మన్లు, ప్రణాళిక సంఘం చైర్మన్ తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట మీరా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలి 5 దశల్లో కార్యాచరణ: ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ, ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.






**99 రోజుల కార్యక్రమంలో చేపట్టనున్న 10 వివిధ అంశాలు:**

1. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ 2. ఆరోగ్యం 3. అరైవ్ – అలైవ్ 4. సంక్షేమం 5. పిల్లల భద్రత – డ్రగ్స్‌కు అడ్డుకట్ట 6. రైతు సంక్షేమం – వ్యవసాయం 7. విద్య 8. యువత – క్రీడలు 9. మహిళలు 10. పర్యావరణం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాలను ఆయా నియోజకవర్గాలు మండలాలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు...

# అమ్రాబాద్ రోడ్ల మీద పెద్దపులి


**- శ్రీశైలం ప్రధానరహదారిపై అర్ధరాత్రి కనిపించిన పెద్దపులి**



**నాగర్ కర్నూల్ జిల్లా,అమ్రాబాద్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :శ్రీశైలం-** హైదరాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం అర్ధరాత్రి పెద్దపులి అటవీశాఖ అధికారులకు కనిపించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలోని గుండం సమీపంలో అటవీ అధికారులు డ్రోన్ సర్వే కోసం సఫారీ వాహనంలో వెలుతుండగా పెద్దపులి రోడ్డుపై వారి కంట పడింది. వాహనాల లైట్ల వెలుగులో పులి జంకకుండా దర్జాగా నడుచుకుంటు వెళ్లిందని అటవీ అధికారులు తెలిపారు. వారు తమ సెల్ఫోన్లలో పెద్దపులి చిత్రాలను బంధించారు...

# వేము నరేందర్ రెడ్డిని సన్మానించిన “పగిడాల”

**- వేము నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకుడు పగిడాల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అభినందనలు**



**భవిష్యత్తు ప్రజా పాలన ప్రతినిధి అవినాష్** కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో రాజ్యసభ సభ్యుడిగా ప్రభుత్వ సలహాదారుగా అసెంబ్లీ సెక్రటరీగా ఉన్న వేము నరేందర్ రెడ్డిని శ్రీనివాసరెడ్డి స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

# దోచుకోవడం,దాచుకోవడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

**- నాగర్ కర్నూల్ మాజీ బీజేపీ అధికార ప్రతినిధి సీనియర్ నాయకులు కొత్తపల్లి రవిరెడ్డి**



**తెల్కపల్లి :**భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర ఏళ్ళు కావస్తున్న ప్రజలకు మాత్రం అన్ని విధాల ఇబ్బందులే పెడుతున్నారు, అమలు చేయలేని గ్యారెంటీ ల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కి దోచుకోవడం మీద దృష్టి పెట్టారు, పూర్తి రుణమాఫీ లేదు, రైతు భరోసా ఊసే లేదు, వడ్లకు 500 బోనస్ ఊహలకే వదిలేశారు, మహిళలకు 2500 మాటే లేదు, 4000 పెన్షన్ నాగలోకంలోనే మర్చిపోయారు, 500 కు సిలిండర్ ఆకాశంలోనే ఉంది ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పళ్ళు తోవడానికి తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు, నెలల తరబడి యూరియా ఇబ్బందులు పడుతున్న రైతులను గాలికి వదిలేశారు, తెలకపల్లి మండల కేంద్రంలో దాదాపు నెల రోజులు తహసిల్దార్ ని పంపకుండా రైతులను, ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డాడు, ఇన్ని హామీలను ఇచ్చి ఇప్పుడు గొంతు కోసిన పైసలు లేవని రేవంత్ రెడ్డి అంటున్నాడు, పరిపాలించడం చేతగాకుంటే రేవంత్ రెడ్డి రాజీనామా చేయండి, పేదల ఇల్లు కూల్చడానికి, ఇసుక మాఫియా చేయడానికి తప్ప మీరు ఎందుకు పనికిరారని నాగర్కర్నూల్ జిల్లా మాజీ బిజెపి అధికార ప్రతినిధి సీనియర్ నాయకుడు కొత్తపల్లి రవి రెడ్డి అన్నాడు, ప్రపంచమే మోడీ వైపు చూస్తుందని అలాంటి నాయకుడి మీద విమర్శలు చేయడం మానుకోవాలి అన్నారు,అసలు మోడీని విమర్శించే స్థాయి మీది కాదు అన్నాడు, రానున్న ఎన్నికలలో ప్రజలు మీకు గట్టిగా బుద్ధి చెప్తారని ఇంట్లో కూర్చొని చప్పట్లు కొట్టడం తప్ప మీరు ఎందుకు పనికిరారు అన్నాడు, వ్యవసాయానికి రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని అటువంటి రైతులను బాధ పెట్టడం కరెక్ట్ కాదని ఇకనుంచైనా సమయానికి వచ్చే ప్రభుత్వ ఫలాలను అందజేయాలని లేకుంటే బిజెపి తరపున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు